# కట్నం

## బెహరా వెంకట సుబ్బారావు

ఆరోజు ఆనందరావ్ ఆఫీసు వదలి ఇల్లు చేరేసరికి రాత్రి ఎనిమిది గంటలైంది. గదిలో అడుగుపెట్టగానే రామం కన్పించాడు. అర్ధాంగి అనూరాధ అతనికి కాఫీ అందిస్తోంది. ఆనందరావూ రామం ఇద్దరూ ఒకే రోజున సర్వీసులో చేరారు. రాజమండ్రిలో ఒకే ఆఫీసులో పదిహేను సంవత్సరాలు పనిచేసారు. మంచి స్నేహితులు.

రామం కథలూ, నవలలూ రాస్తూ వుంటాడు. అతనివి అభ్యుదయ భావాలు. అతని ఆదర్శాలూ ఆశయాలు రచనలలో ప్రస్ఫుటమౌతాయి. నిజజీవితంలో కూడా అతను నిప్పులాంటి మనిషి. అక్రమ మార్గాల్లో ధనార్జనకు ఎన్నో అవకాశాలున్నా అన్యాయపుటార్జనకు ఇష్టపడడు! అవినీతికి ఆమడదూరంలో నిలబడ్డాడు. మూడు సంవత్సరాల క్రితం రామానికి రాజమండ్రి నుంచి విశాఖపట్టణం బదిలీ అయింది. అందుక్కారణం అతని (సత్) ప్రవర్తనే! అతను నమ్ముకొన్న ఆశయాలూ ఆదర్శాలే ఆ బదిలీకి దోహదం చేసాయి. మూడు సంవత్సరాల తర్వాత స్నేహితుణ్ణి చూసిన ఆనందరావ్ ఆనందానికి అవధుల్లేవు.

“వచ్చి ఎంతసేపైంది? ఆఫీసులో ఆలస్యం అయింది?” తన ఆలస్యానికి నొచ్చుకుంటూ పలకరించాడు ఆనందరావ్. వెంటనే అతడు జవాబివ్వడానికి అవకాశమివ్వకుండా ప్రశ్నలవర్షం కురిపించాడు.

“శంకరం బియ్యే పూర్తయిందా? ఇందిర ఇంటరు పాసైవుండాలి! మిగతా ఇద్దరూ ఏం చదువుతున్నారు? మా చెల్లెలు శారద ఆరోగ్యం బావుందా?”

చిరునవ్వు చిందించి క్లుప్తంగా సమాధానం చెప్పాడు రామం.

“శంకరం ఫైనలియర్ రాసాడు. ఇందిర బికాంలో జాయినయింది. మిగతా ఇద్దరూ హైస్కూల్ స్టూడెంట్స్! శారద ఆరోగ్యంగానే ఉంది.”

రామం ఇదివరలా ఉత్సాహంగా వున్నట్లు తోచలేదు ఆనందరావ్‌కి.

“ఏమైనా కొత్త రచనలు చేసావా? ఆమధ్య నీ నవల “ఆదర్శమా నీకో నమస్కారం!” చదివాం. చాలా బావుందోయ్! ఆదర్శం అభ్యుదయం అంటూ తాను నమ్మిన ఆశయాల సాధనకోసం అవినీతికీ అన్యాయాలకీ ఆలవాలమైన ఈ సమాజానికి దూరంగా వుండి నవ సమాజ స్థాపనకు నడుంకట్టిన వ్యక్తిపట్ల ఈ సమాజం ఎలా ప్రవర్తిస్తుందో, ఆ ఆదర్శపురుషుణ్ణి మానసిక వ్యధకు గురిచేసి ఎలా చిత్రహింస చేస్తుందో బహుచాకచక్యంగా చిత్రించావోయ్! ఎంతటి ఆత్మవిశ్వాసం కలవాడైనా నైతిక బలసంపన్నుడైనా మహామేధా సంపత్తు కలిగిన ఈ కుళ్ళు సమాజం సృష్టించిన సుడిగుండంలో చిక్కుకొని దిక్కులేని చావు పొందడం తథ్యం అని నిరూపించావ్. ఆ నవల చదివాక మా అబ్బాయికి కట్నం తీసుకోకూడదని నిశ్చయించుకొన్నానోయ్!”

ఆనందరావ్ అభినందనకి దరహాస వదనుడయ్యాడు రామం.

“తన కథనుగానీ, నవలను గానీ చదివిన తర్వాత వెయ్యి మంది పాఠకుల్లో కనీసం ఒక్కడైనా ప్రభావితుడైతే తన లక్ష్యం నెరవేరినట్లుగానే భావిస్తాడు రచయిత” అభినందనకి సమాధానం ఇచ్చాడు రామం.

కానీ కట్నం లేకుండా నా కొడుక్కి నీ కూతుర్ని చేసుకొనే వాణ్ణే! కానీ మా అబ్బాయి ఇందిరకన్నా రెండు నెలలు చిన్నవాడైపోయాడు!” నొచ్చుకున్నాడు ఆనందరావ్.

“ఎప్పుడూ మీ బావగారిదే మాటంటూ వుంటారన్నయ్య గారూ! మీతో వియ్యం అందలేక పోయినందుకు విచారిస్తూ వుంటారు” వారి మాటల్లో కలిసింది ఆనందరావ్ భార్య అనూరాధ.

ఒక్క నిముషం నిశ్శబ్దంగా గడిచింది.

“మాట్లాడు కొంటూ వుండండి! ఒక్క నిమిషంలో వస్తా” లోపలికి వెళ్ళింది అనూరాధ.

“ఏమిటోయ్ విశేషాలు? చాలాకాలానికి కల్సాం?” మాటల్లోకి దింపాడు ఆనందరావ్.

“విశేషమేవుందోయ్! అంటూ వివరంగా చెప్పాడు రామం. తన పెద్ద కూతురికి పెళ్లి సంబంధం కుదిరిందని, అబ్బాయి రాష్ట్ర ప్రభుత్వోద్యోగి గుమస్తాలని కట్నం పదిహేను వేలని చెప్పాడు. ముహూర్తం కూడా నిశ్చయమైందన్నాడు”.

**రామం మాటలు ఆనందరావ్‌కి అంతుపట్టలేదు. ఆలోచనలో పడ్డాడు. తర్వాత డబ్బు సర్దుబాటు కాకపోతే కలిగే పరిణామాలని ఊహించుకొంటే రామంలాంటి వ్యక్తులకి నిద్రపట్టకూడదు.అయినా ధయిర్యంగావున్నాడు!**

“మామూలు గుమస్తాకి అంత కట్నమా? ఎక్కువేమో!”

“అయినా అమ్మాయికి పద్దెనిమిది కూడా రాలేదు.



అంత తొందరేవిటి?” అప్రయత్నంగా అనేసాడు ఆనందరావ్.

రామం మాట్లాడలేదు. పెళ్లి ముహూర్తం కూడా నిశ్చయం అయాక తానలా అనడం మంచిదికాదని తోచాక బాధపడ్డాడు.

“సరే! నిశ్చయం అయిపోయిందికదా! ఆడపిల్లకి ఎప్పటికైనా పెళ్లి చేయక తప్పదు! కట్నాల రేటు అలా వుంది! మనకి శక్తిలేక ఎక్కువలా కన్పిస్తోంది! అంతే!” అన్నాడు అనునయిస్తూ.

రామం కొంత ఊరట చెందినట్లు గమనించాడు.

‘అంతా మంచి సంబంధం అన్నారు! ఒప్పేసుకొన్నా!’ అన్నాడు.


“అయితే విచారించక్కర్లేదోయ్! శుభం! చాలా సంతోషం!” ఉత్సాహపరిచాడు ఆనందరావ్.

తర్వాత అసలు విషయం చెప్పాడు రామం.

తన భార్యనగలూ ప్రావిడెంటు ఫండూ అంతా కలిపి ఇరవైవేలు అందాయట! పెళ్లి ఖర్చులకి మరో పదిహేనువేలు కావాలిట! “ఋణ సహాయం కోసం వచ్చానని” చెప్పాడు. అయిదారు వేలు సర్దమన్నాడు. తక్కిన సొమ్ము రెండుచోట్ల అప్పుతెస్తున్నట్లు చెప్పాడు. వడ్డీతో సహా రెండు సంవత్సరాల్లో తీరుస్తానన్నాడు.

రామం శక్తికి మించి పరుగెడ్తున్నాడని భావించాడు ఆనందరావ్. ఆమాట అప్పుడన్నా ప్రయోజనం లేదు. నిరుత్సాహపడ్డాడు.

అయిదు సంవత్సరాల క్రితం వరకూ ఆనందరావు ఆర్థిక పరిస్థితి బాగా వుండేది. ఇప్పుడు బాగులేదని కాదు. ఆనందరావు తండ్రి వడ్డీకి అప్పులిచ్చేవాడు. తన ఆఫీసులో చాలా మందికి అప్పులిప్పించాడు. తండ్రి పోయాక ఆస్తిపాస్తులన్నీ అన్నదమ్ముల మధ్య పంపకం



పిడుగు

"చూడు బాబూ..! నువ్వు బుద్ధిగా ఇంజక్షన్ చేయించుకుంటే పది రూపాయలిస్తాను!" ఐదేళ్ళకుర్రాడికి ఆశ చూపించాడు డాక్టర్ దయానిధి.

ఇంజక్షన్ చేయించుకున్న తర్వాత ఆ కుర్రాడు తండ్రితో అన్నాడు 'నాన్నా..! ఇంజక్షన్ బిల్లు మూడు రూపాయలు పోగా మిగిలిన ఏడు రూపాయలు డాక్టరంకుల్ దగ్గర తీసుకో!"

—కృష్ణ కె.ఎం (జాలహళ్ళి ఈస్ట్)

చీపురు కంటబడిన ఏరోజూ పేకాటలో కలిసిరాలేదు! అందుకని చీపురుతో దర్శనమిచ్చినపుడల్లా హేమను తిట్టటం పులిరాజుకు అలవాటే!

భార్యను చేతిలో చీపురుతో చూడగానే మండిపడబోయాడు!

అంతలోనే ఆగిపోయాడు!

కొద్దిసేపట్లో ఎలాగూ ఆమె చావబోతోంది!

'ఈ సమయంలో విరుచుకు పడటమెందుకు?' అనిపించింది, ఒక్క క్షణం మనసులో బాధలాంటిది కల్గింది!

'భార్యను నిర్దాక్షిణ్యంగా హత్య చేస్తున్నాడా?'

మనసులో కంపరం కల్గింది! విషయం బయటపడితే! ఉరి! మరణశిక్ష! తప్పదు!

కానీ, ఎందుకు బయట పడుతుంది?

ఎలా బయట పడుతుంది?

'గ్లాసు మాత్రం వెంటనే జాగ్రత్తగా కడిగెయ్యాలి' అనుకున్నాడు!

"ఆ గ్లాసు ఇలా ఇచ్చెయ్యండి! కడిగేస్తాను!"

హేమ మాటలతో ఉలిక్కి పడ్డాడు పులిరాజు!

"అక్కరలేదు! నేను కడిగేస్తాను!" అన్నాడు తడబడుతూ.

హేమ భర్తవంక విచిత్రంగా చూసింది!

అప్పుడు గుర్తుకొచ్చింది పులిరాజుకు 'తను అనుమానం కల్గించే రీతిలో మాట్లాడినందుకు!' గ్లాసు ఎప్పుడూ తాను కడగడు! అలాటిది తాను కడుగుతానంటే మరి హేమకు అనుమానం రాదూ?

"ఏమిటి? మీరు గ్లాసు కడుగుతారా? చాల్లెండి!" అంటూ మాటలు సాగదీస్తూ "ఇటివ్వండి!" అంది.

ఆ గ్లాసు తీసి వణికే చేతులతో హేమకు అందించేడు పులిరాజు!

భార్య ముఖంలోకి సూటిగా చూడలేక పోయాడు!

"బోర్నవీటా తాగేవా హేమా?" అని అడిగేననుకున్నాడు!

కాని మాటలు అతని పెదవుల కిందే వుండిపోయాయి!

కనీసం తన చెవులకయినా వినబడలేదు!

ఆతని ప్రయత్నం గమనించినట్లు మెల్లగా అంది హేమ.

"మీ అమ్మగారు ఉదయం పూట ఏమి తాగకుండా ఎక్కువ సేపు వుండలేరు కదాఅందులోనూ, ఈ మధ్య మరీ నీరసంగా వున్నారుఅందుకని"అంటూ మాటలు ఆపేసింది!

కెవ్వున కేకవేయబోయి ఆగేడు పులిరాజు!!

"అందుకు ఏం చేశావు?" దాదాపు అరిచినట్లు అడిగేడు.

"నేనేదో కాని పని చేసినట్టు ఎందుకలా అరుస్తారు! అందుకని మీ అమ్మగారికి ఇచ్చేను తాగమని" అంది.

"అమ్మతాగేసిందా?" నీర్సంగా అడిగేడు.

"ఆహా! గ్లాసు చూసేరుకదా! ఒక్క చుక్క మిగల్చకుండా ఊదేశారు!"

"ఓసి రాక్షసిలంజా! ఎంత పనిచేశావే? ఇంతకూ అమ్మఏదీ?"

"ఉదయాన్నే ఏమిటా తిట్లు?" కసురుకుంది. భర్త తల్లడిల్లిపోవటం చూసి మనసులోనే నవ్వేసుకుంది.

క్షణంసేపు భర్తవంక ఉరుముతున్నట్లు చూసి "అదిగోపెరట్లో వేపచెట్టు కింద వాంతి చేసుకుంటు న్నారువెళ్ళండి!"అంది!

పులిరాజు గాభరాగా పెరట్లోకి పరుగెత్తేడు!!!

* * *

చేతిలోని సిగరెట్ ఆష్ ట్రేలో పడేస్తూ అడిగేడు శంకర్.

"కుమార్! రాత్రి పెర్మిషన్ తీసుకుని వెళ్ళిపోయిన ఎలక్ట్రీషియన్ ఎవరు?"

హఠాత్తుగా అడిగిన ఈ ప్రశ్నకు కుమార్ ఆశ్చర్యంతో "సంధూ" అన్నాడు.

ఆ ప్రశ్న ఎందుకడిగేడో తెలియక వింతగా శంకర్ వంక చూసాడు.

"సంధూ ఎలాటివాడు?"

"సంధూ చాలామంచి ఎలక్ట్రీషియన్! నమ్మకస్తుడు! అతడు షిఫ్టులో వుంటే ప్రాబ్లెమ్స్ రాకుండా జాగ్రత్తపడతాడు! 'బ్రేక్ డౌను'వచ్చినా వెంటనే 'అటెండ్' అవుతాడు! అందుకే అతన్ని నైట్‌షిఫ్టులో వేస్తూ వుంటాం తరచుగా. స్వయంగా సమస్యలను ఎదుర్కోడం అతనికి తెలుసు!"అన్నాడు కుమార్.

"జాబ్ విషయంకాదు! వ్యక్తిగతంగా సంధూ ఎలాటివాడు?" ఈసారి శంకర్‌నుండి వచ్చిన సూటి ప్రశ్నకు కుమార్ కలవరపడ్డాడు.

అంతలోనే షిఫ్టు టెక్నీషియన్ జీవన్ రాగానే ఏదో చెప్పాలనుకుంటున్న కుమార్ మాటలు ఆపి నిశ్శబ్దంగా వుండిపోయాడు!


జీవన్ అన్నాడు "సార్! అనకాపల్లి బయలుదేరిన లారీ దారిలో ఎయిర్‌లాక్ అవటం వల్ల ఆగిపోయింది! అందువల్ల సప్లయి కాలేదు సార్! బాగుచేసి వెనక్కు తీసుకొచ్చేస్తున్నారు మనవాళ్ళు. విజయనగరం పోలీసులకి ఫోను అందిపోయింది! అక్కడ కూడా లారీలో సరుకు దింపకుండా వెనక్కి పంపిస్తున్నారట! లోకల్ లారీలు అయిదింటిలోనూ ఒకదానికి ఏక్సిడెంటు అయిందికదా! మిగిలిన నాలుగు లారీల్లోని సరకు చాలా వరకూ డిస్ట్రిబ్యూషను జరిగిపోయిందట! సుమారు నూట పది బూతులు పైగానే కవర్ అయిపోయాయట! పోలీసులు మైకుల్లో ఊరంతా హెచ్చరిక ఇప్పిస్తున్నారట! పోలీసు జీపులే కాకుండా మున్సిపల్ కార్పొరేషను జీపులు కూడా మైకుల్తో తిరుగుతున్నాయట! కృపాకర్‌గారు ఫోన్ దగ్గరే కూర్చుని విషయాలు నోట్ చేసుకుంటున్నారు! మీకు చెప్పమన్నారు!" ఊపిరి పీల్చుకోకుండా గడగడా చెప్పేడు జీవన్!

"థాంక్యు జీవన్! జి.యమ్‌.గారు గదిలోలేరా?"


"లేరుసార్! అర్జెంటుగా బయలుదేరి ఇంటికి వెళ్ళేరు! ఈపరికి తిరిగి వస్తూంటారేమో!" అన్నాడు జీవన్.

"ఏక్సిడెంటు అయిన లారీలోని భూలోక, బొక్లీసు గురించి ఏమయినా తెలిసిందా?" అడిగేడు కుమార్.

"లేదుసార్! విశ్వనాథంగారు స్వయంగా జీపు తీసుకుని బయలుదేరి వెళ్ళేరు! ఆయన తిరిగి వస్తేగాని వివరాలు



# ముఖాముఖి



ద్విభాష్యం రాజేశ్వర్ రావు
49–27–331
కవిత,
మధురానగర్,
విశాఖపట్నం–530 016

పి.ఆర్.వంజిరెడ్డి (14325590. OPRSC); బి.విజయభాస్కరరెడ్డి (నకిరేకల్); ఎమ్.డి. అన్వర్ (భువనగిరి); వి.ప్రతాప్‌కుమార్; బేగం గౌసియా (కల్వటాల)

మీరింతకు ముందు పాలసరఫరా కేంద్రంలో పనిచేసేవారా?

లేదు.

టి.కృష్ణకుమారి (విశాఖపట్టణం)

జనరల్ హాస్పిటల్ గురించి ఏర్పాట్ల గురించీ బాగా రాసేరు. అయితే అంత పెద్ద జనరల్ హాస్పిటల్‌కీ అంబులెన్స్‌లు రెండేనా వుంటాయి? చాలా అవాస్తవికంగా వుంది.

అవును కదూ, నాకూ అలాగే అనిపించింది. కనీసం ఓ పది అంబులెన్స్‌లయినా రెడీగా వుంటాయని అనుకునే వాడిని. కాని ఇంక్వయిర్ చేస్తే రెండే వున్నాయని, అందులో ఒకటి ఎప్పుడూ రిపేర్‌లో వుంటుందనీ తెలిసింది.

తాటకి అమృతవల్లి (రంపచోడవరం)

మీ నవల పేరు బాగుంది కాని నవల బాగోలేదు.

మీపేరు ఎంతో బాగుంది ... కానీ ఇంటిపేరే బాగులేదు.

ఎ.సత్యనారాయణరెడ్డి (మాచెర్ల); కె.వి.రవికుమార్ (కుర్తివాడ)

మొట్టమొదట మీ నవలకు పేరు ఏం పెట్టారు?

అతి రహస్యం! చెప్పకూడదు!!

ఇ.రాజమౌళి (మెట్‌పల్లి); కోడూరి మునిస్వామి శెట్టి (లింగంపర్తి); యస్.విజయకుమార్ (గూడూరు); బి.వి.బాలాజీ

భోపాల్ సంఘటనకు ముందే నవల రాసినట్లు చెప్తున్నారు కదా! ముందుగానే ఎందుకు ప్రచురించలేదు మరి?

భోపాల్ సంఘటన జరుగుతుందని ముందుగానే తెలియక పోవటంవల్ల.

ఎన్.లక్ష్మినారాయణ (తణుకు)

విశాఖపట్నం చుట్టుపక్కల ఊరుపేర్లు, పట్టణంలోని వీధుల పేర్లు, ప్రాంతాల పేర్లు అన్నీ సహజంగా వున్నాయి. విశాఖ డైరీకి బదులు విశాలా డైరీ అని ఎందుకు పేరు మార్చేరు?

నేను వ్రాస్తున్నది 'విశాఖ డైరీ'కి సంబంధించినది కాదు. 'విశాలా డైరీ' అనబడే ప్రయివేట్ డైరీ గురించి.

అవసరాల సత్యవతీ దేవి (సనత్‌నగర్); కుమారి స్వాతి (గజ్వేల్)

మరీ నమ్మలేని నిజాలు రాస్తున్నారు మీరు. ఇంత ఘోరమయిన సంఘటనలు జరుగుతాయంటారా?

భోపాల్ ఉదంతం తెలిసికూడా మీరీ ప్రశ్న అడుగుతున్నారా?

ప్రయాగనాగేశ్వరరావు (సికిందరాబాద్)

మీరు వ్రాస్తున్న సీరియల్ చాలా బాగుంది. నేను డెయిరీలో పని చేస్తున్నా. ఈ సబ్జెక్టు నేను రెండు సంవత్సరాల క్రితం రాయాలనుకున్నాను. కానీ కుదరలేదు. అదే విషయం మీరు బాగా రాస్తున్నందులకు సంతోషంగా వుంది నాకు ....

సికిందరాబాద్ డెయిరీ గురించిన వివరాలు అందించినందుకు కృతజ్ఞతలు.

గోపిశెట్టి నానాజీ (నరవ); క్రొ కాశీ విశ్వనాధరావు (ఏలూరు); వి.వేణు (హైదరాబాద్); పి.పానకాలు (గుంటూరు 3); అంజాద్ (మంచిర్యాల)

నవల పేరు బాగుందని ఆనందపడ్డాం. కానీ అప్పుడే మరణాలు ఆరంభం అయిపోయాయి. ఇంక దేవుడే రక్షించాలి అంటే అర్థమేముంది? దేవుడే ఎవర్ని రక్షిస్తున్నట్లు?

పాఠకులను!!

*

తెలియదు!''

"సరే! మీరు వెళ్ళి తిరిగి వచ్చిన లారీల్లోని సరుకు వేరుగా విల్వ చేయించటానికి ఏర్పాటు చేయించండి! బీ కేర్‌ఫుల్!'' అన్నాడు కుమార్.

జీవన్ వెళ్ళిపోయాడు!

"ఇతను ఎవరు?''

జీవన్ వెళ్ళిపోగానే శంకర్ అడిగేడు!


"జీవన్ ఇతని పేరు! షిఫ్టులో టెక్నీషియన్! బేగింగ్ మిషను పాడయితే బాగు చేస్తాడు!'' కుమార్ అన్నాడు. రౌడీ రంగరాజుకు కుడిభుజం అని చెప్పబోయి రవీంద్ర హెచ్చరిక గుర్తుకు వచ్చి చెప్పటం మానేశాడు!

"ఊహూ!సంధూ వివరాలు చెప్పండి!'' మళ్ళీ అడిగేడు శంకర్!

"సంధూ వ్యక్తిగతంగా చాలా మంచివాడే! ఎవరితోటీ తగవులు పెట్టుకోడు! తన పనేదో తను చూసుకుని వెళ్ళిపోయేరకం!''

"సంధూ పేరు అలావుందేమిటి? తెలుగువాడేనా?''

"కాదు, పంజాబీ! అయితే ఇరవైయేళ్ళకుపైగా నే అతని కుటుంబం తెలుగునాటనే స్థిరపడి పోయిందట! ఈ వూళ్ళో అతనొక్కడే వుండేవాడు. తర్వాత తెలుగు అమ్మాయినే పెళ్ళి చేసుకున్నాడు! తెలుగు బాగా మాట్లాడగలడు! ఈ వూర్లోనే ఐ.టి.ఐ.లో ఎలక్ట్రీషియను సర్టిఫికేటు పూర్తిచేసి ఈ ఉద్యోగంలో చేరేడు!'' అన్నాడు కుమార్.




"ఐసీ!'' అంటూ తలపంకించేడు శంకర్.

తర్వాత రెండు నిమిషాలు ఏదో ఆలోచించి అన్నాడు "మీ వర్కర్స్ ఇక్కడే డ్రెస్ మార్చుకుంటారా? లేక ఇంటి దగ్గర నుండి వచ్చిన బట్టలతో పనిచేస్తారా?''

"బట్టలు మార్చుకుంటారు! అందుకని ప్రత్యేకంగా వారికి లాకర్ రూము వుంది. అక్కడ ప్రతివారికీ తలో లాకరు వుంది. అందులోనే వాళ్ళ బట్టలు, టూల్స్, ఇతర సామాన్లు పెట్టుకుంటారు. ఆ రూము బిల్డింగు మొదట్లో ఎడం పక్కగా వుంది!'' వివరించేడు కుమార్.

"అందులో సంధూకి లాకర్ వుందా?''

"వుంది!''

"ఆ లాకర్ ఒకసారి చూడాలి నేను!'' అన్నాడు శంకర్ దృఢంగా.

"అలాగే! తప్పకుండా! తాళాలు తెప్పిస్తానుండండి! ఎస్టాబ్లిష్‌మెంటుకు సంబంధించిన తాళాలు అన్నీ జి.యమ్.గారి గదిలో వుంటాయి రెండు నిమిషాలు!'' అంటూ కుర్చీలోంచి లేచి బయటకు వెళ్ళేడు! కుమార్ బయటకు వెళ్ళగానే శంకర్ కుర్చీలోంచి మెరుపులా లేచి డ్రాయరు సొరుగు బలంగా లాగేడు!

తెరుచుకోలేదు!

లాక్ చేశాడన్నమాట!

(ఇంతవరకూ ఫైలు చేసుకోండి. మరో భాగం వచ్చే వారం) *